తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
5 మే 2024
సంపుటి : 01
సంచిక : 337
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు



## సోనియా హయాంలో లాలూ తీరు దారుణం

- బీహార్ ప్రచారంలో విమర్శలు పెంచిన ప్రధాని మోడీ
- కరసేవకులను దహనం చేసిన వారికి లాలూ అండ

**తరంగాలు-పాట్నా,**

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో విపక్షాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాగ్బాణాల జోరు పెరుగుతోంది. బీహార్‌లోని దర్భంగాలో శనివారంనాడు జరిగిన ఎన్నికల సభలో ఆర్జేడీ చీఫ్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌పై ఘాటు విమర్శలు చేశారు. 2002 గోద్రా రైలు దహనం ఘటనను ప్రస్తావిస్తూ, కరసేవకులను సజీవ దహనం చేసిని వారిని రక్షించేందుకు సోనియాగాంధీ హయాంలో లాలూ ప్రసాద్ యాదవ్ ప్రయత్నించారని ఆరోపించారు. కల్లోలిత సమయాల్లో కూడా బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడటం విపక్షాలకు ఆనవాయితీగా మారిందని ఎద్దేవా చేశారు. బుజ్జగింపు రాజకీయాల కారణంగానే బీహార్ షెహజాదా (తేజస్వి యాదవ్) తండ్రి (లాలూ) గోద్రా రైలు దహనకాండకు పాల్పడిన వారిని కాపాడే ప్రయత్నం చేశారని, సోనియాగాంధీ -మిగతా 2 లో

- ఇది నిజం కాదని బిజెపి నేతలు చెప్పడం లేదు
- ఆర్ఎస్ఎస్ విధానాలు అమలు చేసే యత్నం
- రుణమాఫీ చేసి తీరుతాం..హరీష్ రెడీగా ఉండు
- కరెంట్ కోతలపై కెసిఆర్ విమర్శలు అర్థరహితం
- 7లక్షలకోట్లు అప్పు చేసి పెట్టిన ఘనుడు కెసిఆర్
- భద్రాద్రి కొత్తగూడెం సభలో సిఎం రేవంత్ వెల్లడి



**బిజెపి ఎజెండాలో రాజ్యాంగం రద్దు,**

**తరంగాలు- కొత్తగూడెం,**

రిజర్వేసన్ల రద్దు చేస్తారని తాము చెబుతుంటే తెలంగాణ బిజెపి నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండాలో రాజ్యాంగం రద్దు, రిజర్వేషన్ల రద్దు ప్రధానాంశంగా ఉందన్నారు. ఈ రెండు వద్దనుకుంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగూడెం జనజాతర సభలో రేవంత్ మాట్లాడుతూ.. ఆగస్ట్ 15 నాటికి రైతుల రెండు లక్షల రుణమాఫీ చేసి, చూపుతామని, హరీష్ రావు రాజీనామాకు సిద్దంగా ఉండాలని మరోమారు సవాల్ చేశారు. అలాగే కెసిఆర్ కరెంట్ కోతలపై చేస్తున్న విషప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్రంలోని ఏ సంకీర్ణంలో చేరతారో కేసీఆర్ చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్.. భాజపాలో చేరతారని మేం మొదటి నుంచి చెబుతున్నాం. కేంద్రంలో భాజపా చేసిన అన్ని చట్టాలకు భారాస మద్దతిచ్చింది. కాంగ్రెస్‌ను అడ్డుకునేందు కు ఆ రెండు పార్టీలు కలిసి కుట్రలు చేస్తున్నాయి. గుజరాత్‌ను ఓడిద్దాం.. తెలంగాణను గెలిపించుకుందాం రండి. రైతు భరోసా ఆగిపోయిందని కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ నెల 9 లోగా ఒక్క రైతుకైనా బకాయి ఉంటే క్షమాపణ చెబుతా. పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ అమలు చేసి హరీశ్‌రావు నోరు మూయిస్తాం అన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు. కేసీఆర్ వైఖరిని ఖమ్మం జిల్లా ప్రజలు ముందే పసిగట్టారు. అందుకే 2014, 2019, 2023లో భారాసను దూరం పెట్టారు. ఇక్కడి ప్రజలు -మిగతా 2 లో

## అమిత్ షా ఫేక్ వీడియో

- అరుణ్ రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు

**తరంగాలు-న్యూఢిల్లీ,**



కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫేక్ వీడియో కేసులో తెలంగాణకు చెందిన అరుణ్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. స్పిరిట్ ఆఫ్ కాంగ్రెస్ పేరిట సోషల్ మీడియాలో అరుణ్ రెడ్డి యాక్టివ్‌గా ఉన్నారు. కాంగ్రెస్ సోషల్ మీడియా జాతీయ సమన్వయకర్తగానూ ఆయన పనిచేస్తున్నారు. పాటియాలా కోర్టు జడ్జి నివాసంలో గతరాత్రి అరుణ్‌ను ఢిల్లీ పోలీసులు హాజరు పరిచారు. అరుణ్ రెడ్డిని మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి -మిగతా 2 లో

## బిఆర్ఎస్ ముమ్మాటికీ కుటుంబ పార్టీ

- బిజెపి మాత్రమే దేశం కోసం పనిచేసా పార్టీ
- మేధావులతో సదస్సులో మాజీ గవర్నర్ తమిళసై

**తరంగాలు-సంగారెడ్డి**



కేవలం కుటుంబ సభ్యుల బాగు కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని.. దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజలను కుటుంబ సభ్యులుగా చూసుకునేది బీజేపీ మాత్రమే అని మాజీ గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్ అన్నారు. శనివారం సంగారెడ్డిలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేధావుల సదస్సుకు తమిళ సై హాజరై ప్రసంగించారు. రాహుల్ -మిగతా 2 లో



## నేడు నీట్ ప్రవేశ పరీక్ష

- నిముషం ఆలస్యం అయినా నో ఎంట్రీ

హైదరాబాద్,
దేశవ్యాప్తంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 5న నీట్ యూజీ-2024 ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఆదివారం మే 5న మధ్యాహ్నం 2 గంటల నుంచి 5.20 గంటల మధ్య జరుగుతుంది. ఇప్పటికే అడ్మిట్ కార్డులను విడుదల చేసిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) -మిగతా 2 లో

## రేవంత్‌వి చిల్లర మాటలు .. ఉద్దెర పనులు ..

- పిచ్చోడి చేతిలో రాయిలా ప్రభుత్వ పనితీరు
- మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు

**తరంగాలు-రాజన్న సిరిసిల్ల,**



తెలంగాణ ప్రభుత్వ పనితీరు పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నాలుగున్నర నెలల కాలంలో చిల్లర మాటలు.. ఉద్దెర పనులు ఇది తప్ప చేసిందేమీ లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. నిన్న సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్లకు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చినప్పుడు నేను ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ఆశించింది.. ప్రభుత్వం నుంచి ఏందంటే.. నాలుగు మంచి మాటలు, చేసిన తప్పుని సరిదిద్దుకునే విధంగా మాట్లాడుతారని ఆశించాను. కానీ ఈ సీఎం వైఖరి గత నాలుగున్నర నెలలుగా చిల్లర మాటలు.. ఉద్దెర పనులు ఇది తప్ప చేసిందేమీ లేదు. ఒక పిచ్చోడి చేతిలో రాయి పెట్టినట్లు అనిపిస్తుంది. కేసీఆర్‌కు ఉల్టా పని చేసే -మిగతా 2 లో



## రాహుల్ యువరాజు అయితే మోడీ చక్రవర్తి

- ప్రజలకోసం పాదయాత్ర చేసిన ఘనత రాహుల్‌ది
- మోడీ మాత్రం రాజప్రసాదం వీడి రాని నిరంకుశ నేత
- గుజరాత్ ఎన్నికల ప్రచారంలో ప్రియాంక ఘాటు విమర్శలు

**తరంగాలు-అహ్మదాబాద్,**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన సోదరుడు రాహుల్ గాంధీని యువరాజు గా సంబోధిస్తుండటంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రజల కోసం రాహుల్ 4,000 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తే, ప్రధాని మోదీ తన రాజభవనంలో కూర్చుని రైతుల దుస్థితిని పట్టించుకోవడం లేదని గుజరాత్‌లోని బనస్‌కాంతలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ అన్నారు. నా సోదరుడిని ఆయన షెహజాదా అని పిలుస్తారు. నా సోదరుడు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి దేశ ప్రజలను కలుసుకున్నారు. వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. మరోవైపు, మన చక్రవర్తి నరేంద్ర మోదీ రాజభవనాల్లో ఉంటారు. నిస్సహాయ రైతులు, మహిళల -మిగతా 2 లో

## కాంగ్రెస్ పాలనలో మార్పు కనిపిస్తోంది



- మోటర్లు కాలుతున్నాయ్..కరెంట్ రావడం లేదు
- వడ్లు కొనే దిక్కు లేదు.. ఉన్న పథకాల్లో కోతలు
- ఐదు గ్యారెంటీల పేరుతో అబద్దాలు ప్రచారం
- రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం మొదలయ్యింది
- మళ్లీ బిఆర్ఎస్‌కు అనుకూలంగా పరిస్థితులు
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల కన్నా ఎక్కువ సీట్లు
- మీట్ దప్రెస్ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత హరీష్ రావు

2 లో

# రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు

(మొదటి తరువాయి)

చైతన్యవంతులు.. ముందుచూపు ఎక్కువ. పదేళ్ల పాటు తెలంగాణకు ద్రోహం చేసింది భాజపానే. ఈ పదేళ్లలో రాష్ట్రానికి ఒక్కటైనా ఇచ్చారా? రాజ్యాంగాన్ని మారుస్తామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శే చెప్పారు. రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకునేందుకు కాంగ్రెస్‌ను గెలిపించాల న్నారు. తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిన కాషాయ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం. రూ.7 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని కేసీఆర్ మాకు అప్పగించారు. భట్టి విక్రమార్క గట్టి వ్యక్తి కాబట్టి నిధులు సర్దుతున్నారు. అన్ని వర్గాల ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. పదేళ్లుగా మోడీ తెలంగాణకు చేసిందేమీ లేదని..రేపు మరేదో చేస్తారన్న ఆశా లేదని ప్రధాని మోదీపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లను రద్దచేయడమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తోందని అన్నారు. అందుకే కులగణన, జనాభా లెక్కల సేకరణ గత పదేళ్లుగా చేపట్టలేదని రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండా మేరకు ముందుకు సాగుతోందని సిఎం విమర్శలు చేశారు. కిషన్ రెడ్డి మంత్రిగా ఉండి తెలంగాణకు ఏం తెచ్చారని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు, వరంగల్ రైల్వే కోచ్ ఏం చేశారని నిలదీశారు. పదేళ్లు ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి రావాలని 400 సీట్లు కావాలని అడుగుతున్నారని చెప్పారు. ఆ 400 సీట్లు రాజ్యాంగాన్ని మార్చడం కోసమే



అడుగుతున్నారని ఆరోపించారు. గాంధీ కుటుంబానికి పదవులపై వ్యామోహం లేదని చెప్పారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే కానీ రిజర్వేషన్లు రద్దు కావని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెంచడమే కాకుండా బలహీనవర్గాల కులగణన కాంగ్రెస్ చేస్తుందని చెప్పారు. రిజర్వేషన్లే ప్రధాన అంశంగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సింగరేణినీ కాపడుతాం.. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళనివ్వం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మూసివేసిన, కాలం చెల్లిన ధర్మల్ పవర్ స్టేషన్‌లను అందుబాటు లోకి తీసుకుని వస్తామన్నారు. ఫాం హౌస్ కి వెళ్లి వచ్చిన కేసీఆర్ పదేళ్లు మొద్దు నిద్ర పోయారన్నారు. సింగరేణి నీ కాపడుతాం.. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళనివ్వం రెప్పపాటు కూడా కరెంట్ పోకుండా ఇస్తున్నామన్నారు. కొత్తగూడెం స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ తెరిపిస్తామన్నారు. రిజర్వేషన్ తొలగించడానికి బీజేపీ చేసిన ప్రయత్నం గురించే సీఎం రేవంత్ చెప్పారన్నారు. రేవంత్ రెడ్డి పై తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కేసుల పేరుతో ఆఫ్ట్రాల్ మీరు ఢిల్లీకి పిలిపిస్తే మేము భయపడతామా? అన్నారు. తప్పుడు ఆరోపణలు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు.కార్యక్రమంలో , మంత్రులు తుమ్మల, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఎంపి అభ్యర్థులు రఘురామిరెడ్డి, నాయక్‌లు కూడా పాల్గొన్నారు.

# రేవంత్‌వి చిల్లర మాటలు .. ఉద్దెర పనులు ..

(మొదటి తరువాయి)

విధంగా రేవంత్ ప్రవర్తిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలను తీసేస్తాం అంటున్నాడు రేవంత్ రెడ్డి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కొత్తగా 23 జిల్లాలను ఏర్పాటు చేశారు. కొన్ని జిల్లాలకు మహానుభావుల పేర్లు పెట్టాం. అదే విధంగా మొదట కొన్ని జిల్లాలు ఏర్పాటు చేసిన తర్వాత స్థానిక ప్రజలు, స్థానిక నాయకులు పోరాటం చేసి సాధించుకున్న జిల్లాలు ఉన్నాయి. అందులో రాజన్న సిరిసిల్ల ఒకటి. ఆనాడు రాజన్న సిరిసిల్ల జిల్లా కోసం ప్రభుత్వంపై పోరాటం చేసి సాధించుకున్నాం అని కేటీఆర్ తెలిపారు. అధికార వికేంద్రీకరణ జరిగిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వరకు అందాయి. ప్రజలకు లాభం జరిగింది. కానీ కేసీఆర్‌కు ఉల్టా చేస్తున్నారు రేవంత్ రెడ్డి. 3 వేల కోట్ల ఆర్డర్ల చీరలు ఇచ్చి చేనేతల బతుకు నిలబెట్టారు. చేనేతలకు కేసీఆర్ గౌరవాన్ని కల్పించారు. రేవంత్ వచ్చిన తర్వాత రంజాన్ తోఫా, బతుకమ్మ చీర, క్రిస్మస్ కానుక కట్ అయ్యాయి. కేసీఆర్ 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహాన్ని పెడితే దానికి రేవంత్ దండ వేయలేదు. నివాళు లర్పించకుండా చేశారు.. అంబేద్కర్‌ను చెరలో పెట్టినట్టు రేవంత్ రెడ్డి అగౌరవపరిచాడు. నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. కేసీఆర్ నాయకత్వంలో



ఏర్పాటైన కొత్త జిల్లాలను కచ్చితంగా కొనసాగించాలి. కొనసాగించకపోతే ప్రజా ఉద్యమం తప్పదు. బీఆర్ఎస్ పార్టీనే నాయతక్వం వహిస్తుందని హెచ్చరిస్తున్నాం అని కేటీఆర్ తెలిపారు. పార్లమెంట్‌కు ఒక జిల్లా ఉండాలని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. మరి 33 జిల్లాల్లో ఏ జిల్లాలు కొనసాగిస్తారు.. ఏ జిల్లాలు తొలగిస్తారో స్పష్టం చేయాలి. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కరీనంరగ్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉన్నాయి. ఈ రెండింటిలో ఏది ఉంచుతారో చెప్పాలి. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో జగిత్యాల, నిజామాబాద్ ఉన్నాయి. ఈ విషయంలో కూడా స్పష్టత ఇవ్వాలి. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలు ఉన్నాయి. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలు ఉన్నాయి. వీటిలో ఏ రెండు జిల్లాలు ఎత్తేస్తారో చెప్పాలి. ఇవాళ పరిపాలన పిచ్చోడి చేతిలో రాయి ఉన్నట్లు ఉంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా వికేంద్రీకరణ చేయాలి. ఇంకా కొత్త డివిజన్లు, మండలాలు మున్సిపాలిటీలు ఏర్పాటు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇకనైనా చేసిన తప్పుకు చెంపలు వేసుకుని బుద్ధి తెచ్చుకోవాలి రేవంత్. నేతన్నల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయి. పిచ్చి వాగుడు మానుకొని నేతన్నలకు ఆర్డర్లు ఇవ్వండి.. మీకు దమ్ముంటే 6 వేల కోట్ల ఆర్డర్లు ఇవ్వు.. కాటన్ పరిశ్రమకు ఊతమిచ్చే విధంగా చేయ్. నేతన్నల ఉసురు తగిలే విధంగా దిక్కుమాలిన రాజకీయాలు చేయడం బంద్ చేయ్. ఊసరవెల్లి రంగులు మార్చినట్టు.. రేవంత్ రెడ్డి తారీఖులు మారుస్తున్నాడు. రుణమాఫీ 9వ తేదీ అన్నాడు.. ఇప్పుడేమో దేవుళ్ల మీద ఒట్లు వేస్తూ రోజుకో తేదీ అంటున్నాడు అని కేటీఆర్ విమర్శించారు.

# కాంగ్రెస్ పాలనలో మార్పు కనిపిస్తోంది

- -మోటర్లు కాలుతున్నాయ్..కరెంట్ రావడం లేదు
- -వడ్లు కొనే దిక్కు లేదు.. ఉన్న పథకాల్లో కోతలు
- -ఐదు గ్యారెంటీల పేరుతో అబద్దాలు ప్రచారం
- -రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం మొదలయ్యింది
- -మళ్లీ బిఆర్ఎస్‌కు అనుకూలంగా పరిస్థితులు
- -పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల కన్నా ఎక్కువ సీట్లు
- -మీట్ దప్రెస్ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత హరీష్ రావు

**తరంగాలుహైదరాబాద్,** కాంగ్రెస్ చెప్పినట్టు రాష్ట్రంలో మార్పు మొదలైందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ వచ్చాక మళ్లీ తాగునీటి కొరత వచ్చిందని, ప్రజలకు నీళ్ల కష్టాలు మొదలయ్యాయని, విద్యుత్ సరఫరాలో మార్పు మొదలైందన్నారు. కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని, కాంగ్రెస్ 15 గంటల విద్యుత్ కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..బీజేపీ, కాంగ్రెస్ ఇచ్చే అబద్ధపు హామీలతో ప్రజల గుండెలు మండుతున్నాయన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో బీఆర్ఎస్‌కు అపూర్వ ప్రజాధరణ వస్తున్నది. మహిళలు, రైతులు, యువత కేసీఆర్‌కు స్వాగతం పలుకు తున్నారు. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం వస్తుంది. కాంగ్రెస్ బీజేపీ కంటే బీఆర్ఎస్‌కు ఎక్కవ సీట్లు వస్తాయన్నారు. కేసీఆర్ పాలనలో ఉన్నప్పుడు ఒక్క మోటర్ కూడా కాలలేదన్నారు. కాంగ్రెస్ వచ్చాక మోటర్లు కాలిపోతున్నాయని చెప్పారు. 'ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు తగ్గిపోయాయి. ప్రతిపక్షాలతో జైళ్లను నింపడంలో మార్పు మొదలైంది. కొత్త పథకాలు రాలేదు, ఉన్న పథకాల్లో కోతలు వచ్చాయి. ఆరు గ్యారంటీల్లో ఒక్కటైనా అమలయ్యిందా?. ఐదు గ్యారంటీలు అమలు చేశామని అబద్దాలు చెప్తున్నారు. మొదటి గ్యారంటీ మహాలక్ష్మి అమలు చేశారా? రెండో గ్యారంటీ రైతులకు రుణమాఫీ, బోనస్ ఇచ్చారా?, మూడో గ్యారంటీ ఇంటి స్థలం ఎవరికైనా ఇచ్చారా? నాలుగో గ్యారంటీ నిరుద్యోగ భృతి ఇవ్వలేదు? ఐదో గ్యారంటీ చేయూత ఫెయిల్. గృహజ్యోతి కూడా పాక్షికంగానే అమలుచేశారు. 90 లక్షల మంది ఉంటే 30 లక్షల మందికి గృహజ్యోతి ఇచ్చారు. రైతులకు మోసం, మహిళలకు మోసం, పేదలకు మోసం. కాంగ్రెస్ మోసం చేయని మనిషి లేడు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా కాంగ్రెస్ నిలబెట్టుకోలేదు. అన్నవస్త్రాల కోసం పోతే ఉన్న వస్త్రాలు పోయినట్టయ్యింది. బాండ్ పేపర్ బౌన్స్ చేసిన కాంగ్రెస్‌కు శిక్ష వేయాలని ప్రజలు నిర్ణయించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రామిసరీ నోట్లు.. ఇప్పుడు ప్రతి ఊరి దేవుడిపై ఒట్లు. బాండ్ పేపర్ రాసిచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారు. రైతుబంధు రాలేదంటే చెప్పుతో కొడతామని ఓ మంత్రి అన్నడు. మంత్రి తుమ్మలకే రైతుబంధు రాలేదన్నారు. రాష్ట్రం పరువు తీసేలా సీఎం రేవంత్ భాష, వ్యవహార శైలి. రేవంత్ భాషను తెలంగాణ ప్రజలు అంగీకరించడం లేదు

# సోనియా హయాంలో లాలూ తీరు దారుణం

(మొదటి తరువాయి)

హయాంలో ఇది జరిగిందని ప్రధాని చెప్పారు. పశుగ్రాసం కుంభకోణంలో దోషి అయిన లాలూ అప్పుడు రైల్వే శాఖ మంత్రిగా ఉన్నారని తెలిపారు. ఆయన ఒక దర్యాప్తు కమిటీని కూడా వేశారని, గోద్రా అమానుష ఘటనకు పాల్పడినట్టు చెబుతున్న వారిపై క్రిమినల్ ఆరోపణల్లో నిజం లేదంటూ నివేదిక తెప్పించుకున్నారని, అయితే ఆ నివేదికను కోర్టు చెత్తబుట్టలో పడేసిందని మోదీ చెప్పారు. రాహుల్, తేజస్వి యాదవ్ పేర్లను ప్రధాని నేరుగా ప్రస్తావించకుండా వారిపై వ్యంగ్యోక్తులు గుప్పించారు. 'ఢిల్లీలో ఒక యువరాజు ఉన్నాడు. పాట్నాలో కూడా ఒక యువరాజు ఉన్నాడు. ఒక యువరాజు చిన్నప్పటి నుంచి ఈ దేశాన్ని తన రాజ్యంగా అనుకుంటూ ఉంటాడు. మరో యువరాజు బీహార్ తన రాజ్యం అనుకుంటాడు. ఇద్దరి రిపోర్టు కార్డులు కూడా ఒక్కటే. స్కాములు, ఆటవిక పాలన తప్ప వారి ప్రోగ్రెస్ కార్డులో ఏవీ కనిపించవు' అని మోదీ విమర్శించారు. ముస్లింలకు రిజర్వేషన్లు అంటూ రిజర్వేషన్ల అంశాన్ని 'ఇండియా' కూటమి తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు

# బిఆర్ఎస్ ముమ్మాటికీ కుటుంబ పార్టీ

(మొదటి తరువాయి)

గాంధీ కుటుంబం దేశానికి చేసింది ఏమీ లేదన్నారు. అస్సలు ఆయనకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. 70 సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో ఉన్నా అభివృద్ధి శూన్యమని విమర్శించారు. అభివృద్ధి కేవలం మోదీతోనే సాధ్యమని.. అందుకే దేశ ప్రజలు మోదీని కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్నికల్లో పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే అని... బీఆర్ఎస్‌తో అస్సలు కాదన్నారు. ఏ పార్టీకి ఓటు వేసిన గెలిచేది మాత్రం మోదీనే అని తమిళ సై ధీమా వ్యక్తం చేశారు. 'చాలా మంది మీరు గవర్నర్ పదవికి ఎందుకు వదిలేశారు అడిగిన వారికి ఒక్కటే చెపుతున్న ... ప్రజలతో ఉండటానికి ప్రజల కోసం పని చేయడానికి, ప్రత్యక్షంగా ప్రజలతో ఉండాలని అంతేకాక తెలంగాణ ప్రజలు అందరి నన్ను సోదరిగా స్వీకరించారు. ఆ ప్రేమ కోసం గవర్నర్ పదవిని కూడా వదిలేశా' అని తమిళ సై సౌందర్ రాజన్ వివరించారు.

# అమిత్ షా ఫేక్ వీడియో కేసు

(మొదటి తరువాయి)

జడ్జి అనుమతి ఇచ్చారు. అరుణ్ రెడ్డిని అమిత్ షా ఫేక్ వీడియోపై ఢిల్లీ పోలీసులు విచారిస్తున్నారు. సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించడంతో అరుణ్ రెడ్డి ఫోన్లను ఢిల్లీ పోలీసులు సీజ్ చేశారు. కాగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రసంగానికి సంబంధించిన వీడియో మార్ఫింగ్‌కు పాల్పడి వైరల్ చేశారనే ఆరోపణల కేసులో నిందితులపై కఠిన చర్యలు తీసుకోరాదని పేర్కొంటూ ఢిల్లీ పోలీసులకు తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. టీపీసీసీ సోషల్ మీడియా విభాగానికి చెందిన మన్నె సతీశ్‌తో పాటు ఆస్మా తస్లీం, అంబాల శివకుమార్, నవీన్, కోయ గీత, పెండ్యాల వంశీకృష్ణలు ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. వీరంతా శుక్రవారం హైకోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే'ఫేక్ వీడియోకు సంబంధించి హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు రని.. తిరిగి అవే ఆరోపణలపై ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు కేసు నమోదు చేసి మాకు నోటీసు జారీ చేశారని నిందితులు తెలిపారు.

# నేడు నీట్ ప్రవేశ పరీక్ష

(మొదటి తరువాయి)

పరీక్ష నిర్వహణకు అన్ని సన్నాహాలు పూర్తి చేసింది. ఈ పరీక్షకు 23,81,833 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇంగ్లీష్, హిందీ, తెలుగు కాకుండా, ఈ పరీక్ష మొత్తం 13 భాషలలో పెన్,పేపర్ విధానంలో నిర్వహించబడుతుంది. ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రతి ఏడాది ఈ పరీక్ష నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అభ్యర్థులు పరీక్ష మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. నిబంధనలకు, షరతులకు పరీక్ష నిర్వహణ కు సంబంధించిన నీట్ ఉమ్మడి వరంగల్ జిల్లా సిటీ కోఆర్డినేటర్ మంజుల దేవి వివరాలను వెల్లడించారు. నిమిషం ఆలస్యమైన నో ఎంట్రీ అన్నారు. పరీక్షకు 5205 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో 9 పరీక్ష కేంద్రాలున్నాయన్నారు. ఉదయం 11:30 నుంచే పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా ఒక ఐడెంటిటీ ప్రూఫ్ వెంట తీసుకురావలసి ఉంటుందన్నారు

# రాహుల్ యువరాజు అయితే మోడీ చక్రవర్తి

(మొదటి తరువాయి)

అవస్థలు ఆయనకు ఏ విధంగా అర్థమవుతాయి? అధికారం ఆయన చుట్టూ ఉంది. ఆయన చుట్టూ ఉండే వాళ్లు ఆయనను చూసి భయపడిపోతుంటారు. ఎవరూ ఆయనకు ఒక్క మాట కూడా చెప్పలేరు. ఎవరైనా ఒకవేళ తన గొంతు వినిపించాలనకున్నా వారి గొంతు అణగదొక్కేస్తుంటారు' అని ప్రియాంక చెప్పారు. ప్రధానమంత్రి బడా వ్యక్తుల గురించే పట్టించుకుంటారు కానీ సామాన్య ప్రజానీకం గోడు ఆయనకు అక్కర లేదని ప్రియాంక విమర్శించారు. గుజరాత్ ప్రజలు మోదీని గౌరవించి ఆయనకు అధికారం కట్టబెట్టారని, కానీ ఆయన బడా వ్యక్తుల గురించే ఆలోచిస్తుంటారని అన్నారు. మోదీ కనీసం ఒక్క రైతునైనా కలుసు కోవడం మీరు ఎప్పుడైనా చూశారా? వారిని కలుసుకునే ప్రయత్నం కూడా చేయరు. ఎన్నికలు ముంచుకొచ్చి. తమకు ఓట్లు రావని తెలుసుకున్న తర్వాత ప్రధాని మోదీ చట్టాలను మారుస్తామంటున్నారని ఆక్షేపించారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కోరుకుంటోందని ప్రియాంక ఆరోపించారు. 'ప్రజలకు రాజ్యాంగ హక్కులు ప్రసాదించింది.

## మిర్యాలగూడలో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

నలగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపు కోసం సీతారాంపురం 44వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ల అజయ్ మాట్లాడుతూ ఈసారి కేంద్రంలో ఇండియా సర్కార్ 400 సీట్లతో ఏర్పడుతుందని అందులో నల్గొండ పార్లమెంటు కూడా ఉంటుందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ టిఆర్ఎస్ రెండు పార్టీలో కూడా వాళ్ళ యొక్క కుటుంబ సభ్యులకు టికెట్ ఇప్పిచ్చుకోవడం జరిగింది, ఇటువంటి ప్రజా ప్రతినిధి అనుభవం లేని వ్యక్తులు. ఇటు బిజెపి అభ్యర్థి హుజూర్నగర్ మాజీ శాసనసభ్యులు అనేక విధాలుగా హుజూర్నగర్ నియోజకవర్గం నీ అభివృద్ధి చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ గత పది సంవత్సరాలుగా అనేక అభివృద్ధి పదంలో ప్రపంచంలోనే భారత్ ను తొలి స్థానంలో నిలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ రమణ మహేష్ ప్రశాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచంలో అతిపెద్ద అవినీతి పార్టీ బిజెపి

**-బిజెపి ఓటమి దేశానికి రక్ష**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**




**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మ**

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించడం ద్వారా దేశంలో ప్రజాస్వామ్యాన్ని, లౌకిక విలువలని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు మీద ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం 3 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి చేతి గుర్తు ను గెలిపించాలని భారీ ప్రదర్శన, బోస్ బొమ్మ సెంటర్ లోసభ నిర్వహించడం జరిగింది. త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ దేశంలోని 16 వేల కోట్ల రూపాయలు ఎలక్ట్రోల్ బాండ్ల ద్వారా పొంది లెక్కలు ప్రకటించకుండా అవినీతికి పాల్పడిన పార్టీ బిజెపి పార్టీ అని విమర్శించారు. ప్రపంచంలో ఏ రాజకీయ పార్టీ ఇంత పెద్ద స్థాయిలో అవినీతికి పాల్పడలేదని పేర్కొన్నారు. అదేవిధంగా గత అనేక సంవత్సరాలుగా ఉన్న దేశ ప్రజల సంపద అయిన ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ రంగ సంస్థల కోట్లాది రూపాయల విలువైన పరిశ్రమలు, భూములను అదానీ, అంబానీ లకు, కార్పొరేట్ కంపెనీలకు అంటగట్టారని విమర్శించారు. మరోపక్క మతోన్మాద చర్యలు రెచ్చగొడుతూ దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టే చర్యలు చేపడుతుందని విమర్శించారు. దేశంలో రాజ్యాంగ రక్షణ, దేశ భద్రత కోసం ఈ నెల 13న జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామసహాయం రఘురాం రెడ్డి చేయ్యి గుర్తుపట్టిపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎర్రం బాలగంగాధర్ తిలక్, సిపిఎం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, తుశాకుల లింగయ్య, కార్పొరేటర్ ఎర్ర గోపి నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు, ఎస్ కే సైదులు, పత్తిపాక నాగ సులోచన, బండారు వీరబాబు, షేక్ ఇమామ్, షేక్ మస్తాన్, ఎర్రా రంజిత్, కార్మిక సంఘాల నాయకులు హెచ్ బుజ్జి, మేనాల మల్లికార్జున్, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమి అభ్యర్థి
# రఘువీర్ రెడ్డిని గెలిపించండి

**- ఎఫ్సిఐ వద్ద సిఐటియూ ఆధ్వర్యంలో ప్రచారం**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ కోరారు. శనివారం పట్టణంలోని ఎఫ్ సి ఐ గోదాం వద్ద హమాలి కార్మికులకు కరపత్రాలు అందించి ప్రచారం చేశారు. కార్మిక చట్టాలను తూట్లు పొడిచేందుకు మోడీ కుట్ర పన్నుతున్నదని ఆరోపించారు. కార్మికుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేసేందుకు గత ప్రభుత్వంలో ప్రయత్నం చేశారని విమర్శించారు కార్మికుల హక్కులు, చట్టాలు సంక్షేమం కొనసాగాలంటే బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. మతం పేరిట రాజకీయం చేస్తూ లబ్ధి పొందాలని బిజెపి ప్రయత్నిస్తుందని విమర్శించారు మోడీ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. గత 10 ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు పాల్పడిందని పేదలకు చెందాల్సిన సంపద దోచుకున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్కు ఓటేస్తే కేంద్రంలో బిజెపికి మద్దతు తెలుపుతారని అలాంటి పార్టీలను ఓడించాలని కోరారు. కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడే కమ్యూనిస్టు పార్టీలు మద్దతు తెలిపే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, నాయకులు రామారావు, వేర్ హౌసింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బాణాల అంజన్ రావు, వెంకటేశ్వర్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## ప్రముఖ ఎన్నారై వేమూరి అజయ్ యువసేన ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా లో కాంగ్రెస్ పార్టీ భారీ ఎన్నికల ర్యాలీ,

**-ముఖ్య అతిధి గా హాజరుకానున్న ప్రముఖ ఏన్నారై వేమూరి అజయ్.**



**తరంగాలు //హైదరాబాద్ సిటీ //**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి లా మీద అభిమానంతో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించి కొనిజర్ల, వైరా మండలాల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకై భారీ సంఖ్యలో అత్యధిక జన సముద్రంతో ర్యాలీ నిర్వహించినట్లు వారు హైదరాబాద్ నుండి ఒక ప్రకటనలో తెలిపినారు. అజయ్ యువసేన అజయ్ అభిమానులు అందరు కూడా త్వరలో సమావేశం నిర్వహించి. ఖమ్మం జిల్లా లో ర్యాలీ నిర్వహించనున్నట్లు వారు తెలిపినారు, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే తన లక్ష్యంగా ఈ ఎన్నికల ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపినారు ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి రఘురాం రెడ్డి ని ,కాంగ్రెస్ పార్టీ ని గెలిపించడమే లక్ష్యంగా తన యువసేన పనిచేస్తుందని కూడా వారు తెలిపారు.

# పటిష్ట ఏర్పాట్ల మధ్య ఈ వి ఎం ల కమిషనింగ్

**-ఏ ఆర్ ఓ/బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే..**
**-ఏనుమముల లో ప్రారంభమైన ఈ వి ఎం ల కమిషనింగ్ ప్రక్రియ...**








**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**

పటిష్ట ఏర్పాట్ల మధ్య ఈ వి ఎం ల కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభమైనట్లు ఏ ఆర్ ఓ/బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు.ఈ సందర్భం గా ఏ ఆర్ ఓ మాట్లాడుతూ..15-వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధి లోని వరంగల్ (తూర్పు) నియోజక వర్గానికి చెందిన ఈ వి ఎం ల కమిషననింగ్ ప్రక్రియను అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలోవివిధ రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో లో ఎనుమాముల లో శనివారం స్ట్రాంగ్ రూం ను తెరిచి ప్రారంభించడం జరిగిందని నియోజక వర్గానికి కేటాయించబడిన మాస్టర్ ట్రైనర్ ల ఆధ్వర్యం లో 21 టేబుల్స్ ను ఏర్పాటు చేసి 106- వరంగల్ (తూర్పు) నియోజక వర్గానికి కేయించబడిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ లు వివి ప్యాట్ లను సరియైన పద్ధతిలో బ్యాలెట్ పేపర్ అడ్రస్ ట్యాగ్ లను ఇంక్ పేపర్ తో సహా సీల్ చేసి పోటీలో ఉన్న 42 మంది అభ్యర్థులకు ఒక్కో అభ్యర్థికి ఒక్కో ఓటు వేసి మొత్తం ఈ వి ఎం లలో 5% యంత్రాలలో బి యు లలో 1000 ఓట్లు మాక్ పోల్ చేసి రాజకీయ పార్టీల సమక్షం లో పోటీ చేయు అభ్యర్థుల సమక్షం లో గుర్తులను లోడింగ్ చేయడం జరుగుతుందని, ఇట్టి ఈ వి ఎం ల కమిషనింగ్ ప్రక్రియ ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం సి సి టివి కెమెరాల పర్యవేక్షణ లో మెటల్ డిటెక్టర్ ల కనుసన్నలలో ఎలాంటి మొబైల్ ఫోన్ లను కమిషనింగ్ నిర్వహించు కేంద్రం లోకి అనుమతి లేకుండా రెండు రోజుల్లో పూర్తి చేయడానికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో వరంగల్ జిల్లా అదనపు కమిషనర్ సంధ్యా రాణి వరంగల్ తహశీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు

## సిసి వాల్ నిర్మాణ సంస్థల ప్రతినిధులతో మంత్రి తుమ్మల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

మున్నేరుకి ఇరువైపులా నిర్మిస్తున్న సీసీ ప్రొటెక్షన్ వాల్ పనులపై నిర్మాణ సంస్థ ప్రతినిధులతో రాష్ట్ర వ్యవసాయం, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. నదిని రక్షించుకుంటూనే నదికి ఇరువైపులా గృహాలు నిర్మించుకున్న వారితో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలి. ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం వలన మున్నేరు కి ఇరువైపులా ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనెలాగ నిర్మాణం చేపట్టాలి. వాల్ నిర్మాణం ప్రారంభం అయ్యే గోళ్ళపాడు ఆనకట్ట నుండి చివరి ప్రకాష్ నగర్ ఆనకట్ట వరకు నిత్యం నీరు నిలువ వుండేలా చర్యలు తీసుకోవాలి,అవసరమైతే మధ్యలో చిన్న చిన్న చెక్ డ్యాముల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలి. ఖమ్మంలో నానాటికి పెరుగుతున్న ట్రాఫిక్ దృష్టిలో పెట్టుకొని బైపాస్ రోడ్డు నుండి ప్రకాష్ నగర్ బ్రిడ్జీ వరకు ప్రొటెక్షన్ వాల్ ను అనుకుని డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి. వాల్ నిర్మాణం వలన తలెత్తే డ్రైనేజీ సమస్యల విషయంలో మున్సిపల్ కార్పొరేషన్ ఇంజినీర్లతో చర్చించి సమస్యల పరిష్కారం చేసుకోవాలి. అంతే కాకుండా రోడ్లు భవనాల శాఖ,పంచాయితీ రాజ్,ఇరిగేషన్,విద్యుత్,పోలీస్, కేబుల్స్ విషయంలో బి ఎస్ ఎన్ ఎల్ వంటి అన్ని శాఖల అధికారులు సమావేశం ఏర్పాటు చేసి వాల్ నిర్మాణం వలన భవిష్యత్తులో నగరం మీద ఎలాంటి ఒత్తిడి లేకుండా చూడాలని సూచించారు. నిర్మాణ పనుల విషయంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే నా దృష్టికి తీసుకురావాలని కలక్టర్ తో మాట్లాడి సమస్యలు పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని నిర్మాణ సంస్థ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

# ప్రతి ఒక్కరు ఎండాకాలంలో మొక్కలను రక్షించుకుందాం



తరంగాలు /సంగెం

ఎండాకాలంలో మొక్కలను మనం రక్షిస్తే ఆ మొక్కల రేపటి చెట్లు అయి మనకు రక్షణ ఇస్తాయి అసలే ఎండాకాలం మనుషులం మనం బయటికి వెళ్లాలంటే ఆ ఎండకు తట్టుకోలేకపోతున్నాం మొక్కలు ఎలా తట్టుకుంటాయి మన ప్రాణాలను రక్షించడానికి నిరంతరం ఆక్సిజన్ గాలిని మనకు ప్రసాదించే ఈ ఎండాకాలంలో ప్రతి ఒక్కరు మొక్కలను కాపాడాలని సమాజ సేవకులు పులి రాజశేఖర్ అన్నారు... సంగెం,మండల కేంద్రంలో తాను మూడు మొక్కలను ఎంచుకొని ఈ ఎండ నుండి ఆ మొక్కల ను రక్షించడానికి నీరు పోయడం జరుగుతుంది మండే ఎండలో మొక్క ఎండిపోకుండా ఇప్పుడున్న సందర్భంలో నీళ్లు మొక్కలకు అత్యవసరం భూమ్మీద చెట్లు లేకపోతే మానవ మనుగడలేదు... మన చుట్టుపక్కల మీరు చిన్నతనంలో విద్యనభ్యసించే పాఠశాలలో, చదువుకునే కళాశాలలో మీకెంతో నీడనిచ్చింది... మీకోసం సేవలందించిన అలాంటి చెట్లు మనుగడ కొరకు ప్రతి ఒక్కరూ ఓ మూడు మొక్కలకు నీళ్లు అందించాలి మీరు మరో ముగ్గురికి ఈ విషయం చెప్పాలి సమాజ సేవకులుపులి రాజశేఖర్ అన్నారు.

# అదిరిపోయేలా.. అరుణ బర్త్ డే సెలెబ్రేషన్స్



తరంగాలు–పాలమూరు

మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరుణ బర్త్ డే వేడుకలు అదరహో అనిపించాయి. 65వ బర్త్ డే సందర్భంగా మహబూబ్ నగర్ పద్మావతి కాలనీ లోని అరుణ నివాసానికి అభిమానులు, పార్టీకార్యకర్తలు పోటెత్తారు. అరుణ కు పుష్ప గుచ్చాలు అందజేస్తూ అరుణ కు బర్త్ డే విషెష్ తెలిపారు. స్పెషల్ ఎట్రాక్షన్ గా 64 కేజీల కేక్ పాలమూరు ఆడబిడ్డ అరుణకు పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా అభిమానులు అరుణ తో 64 కేజీల స్పెషల్ కేక్ కట్ చేయించిన తీరు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. అభినందనల వెల్లువ మహబూబ్ నగర్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ గ జన్మదినం సందర్భంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని అభిమానులు, ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున వచ్చి పాలమూరు ఆడ బిడ్డ చెరుగని చిరునవ్వు, చెదిరిపోని గుండెబలం నాయకత్వానికి నిలువెత్తు రూపమైన డీకే అరుణకు ఆత్మీయ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రామనామ స్మరణతో మారుమోగిన కేసముద్రం పట్టణం..

## – అత్యంత వైభవంగా హనుమాన్ శోభాయాత్ర..





తరంగాలు/కేసముద్రం/

రామనామ స్మరణతో మారుమోగిన కేసముద్రం పట్టణం... జైశ్రీరామ్ ...జై జై శ్రీరామ్ అంటూ హనుమాన్ దీక్ష స్వీకరించిన స్వాములు కేసముద్రం మండల కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయం నుండి పుర వీధుల గుండా హనుమాన్ శోభాయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు శ్రవణ్ శర్మ, భాస్కర్ శర్మ,వొాలం శ్రీను, పొదిల నర్సింహ రెడ్డి, గాంధీ వెంకట్ రెడ్డి, రమేష్,లెంకల పెల్లి శ్రీనివాస్ ,బచ్చులక్ష్మీనారాయణ , దినేష్ మధుకర్, నవనీత్ , వెంకటేశ్వర్లు, విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి పోరిక కృష్ణమూర్తి, విశ్వహిందూ పరిషత్ మానుకోట మండల అధ్యక్షులు దిలీప్ ,విశ్వహిందూ పరిషత్ మానుకోట పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, భజరంగ్ దళ్ మానుకోట జిల్లా అధ్యక్షులు నాళ్ళ కిరణ్ కుమార్ గుప్తా , విశ్వహిందూ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి తాడూరి ఉమేష్ శర్మ ,గురు స్వామి సంతోష్ కుమార్, హనుమాన్ బ్రహ్మచారి సుధాకర్, బీమా, లాల్సింగ్, జోగ్య, నరేష్, బిగుణ, మైబు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గంలోని ఐదు అసంబ్లీ సెగ్మెంట్ల ఇవియంల రెండవ రాండమైజేషన్ పూర్తి...







**–రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య...**
**–సాధారణ పరిశీలకుల సమక్షంలో**
**–పొలిటికల్ పార్టీలప్రతినిధుల అధ్వర్యంలో ఈవిఎం ల రెండవ రాండమైజేషన్ నిర్వహణ...**

వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఈ నెల 13వ తేదీన నిర్వహించ నున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సాధారణ ఎన్నిల పరిశీలకులు బండారి స్వాగత్ రణవీర్ చంద్ సమక్షంలో వివిధ పొలిటికల్ పార్టీల ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని ఐదు అసంబ్లీ సెగ్మెంట్ల ఇవియం ల రెండవ రాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని వరంగల్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని స్టేషన్ ఘన్పూర్ అసంబ్లీ సెగ్మెంట్ లో గల 295 పోలింగ్ బూత్ లకు 1106 బ్యాలెట్ యూనిట్లు, 368 కంట్రోల్ యూనిట్లు, 413 వివి ప్యాట్ లను, పాలకుర్తి లోని 296 పోలింగ్ బూత్ లకు 1110 బ్యాలెట్ యూనిట్లు, 370 కంట్రోల్ యూనిట్లు, 414 వివి ప్యాట్ లను, వరంగల్ తూర్పులోని 230 పోలింగ్ బూత్ లకు 862 బ్యాలెట్ యూనిట్లు, 287 కంట్రోల్ యూనిట్లు, 322 వివి ప్యాట్ లను, వర్ధన్నపేటలోని 279 పోలింగ్ బూత్ లకు 1046 బ్యాలెట్ యూనిట్లు, 348 కంట్రోల్ యూనిట్లు, 390 వివి ప్యాట్ లను,భూపాలపల్లి లోని 317 పోలింగ్ బూత్ లకు 1208 బ్యాలెట్ యూనిట్లు, 412 కంట్రోల్ యూనిట్లు, 459 వివి ప్యాట్ లను, బియు లు, సియు లు 125 శాతం, వివి ప్యాట్లు 140 శాతం ఆన్లైన్ ద్వారా కేటాయించడం జరిగిందిని, మిగిలిన పరకాల, వరంగల్ పశ్చిమ అసంబ్లీ సెగ్మెంట్లకు ఆదివారం ఇవియంల రెండవ రాండమైజేషన్ చేయనున్నట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో 42 మంది వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు పోటీలో ఉన్నందున ప్రతి పోలింగ్ కేంద్రానికి మూడు బ్యాలెట్ యూనిట్లు కేటాయించడం జరిగిందన్నారు.అనంతరం తపాల శాఖ పోస్ట్ ద్వారా స్వీకరించే సర్వీస్ ఓటర్ల బాలట్ పేపర్లను భద్రపరిచే బ్యాలెట్ పేపర్ బాక్స్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ వేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ శ్రీనివాస్, ఆర్డీఓ సిదం దత్తు, కాలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, పర్యవేక్షకులు విశ్వ నారాయణ, విజయ్ సాగర్

పోటీలో ఉన్న రాజకీయ పార్టీల ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జాగ్రత్తగా నిర్వహించాలి

**–జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి విపి గౌతమ్**



తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా స్థానిక ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను రిటర్నింగ్ అధికారి శనివారం పరిశీలించారు. పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఓటింగ్ సరళి గురించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, సాఫీగా జరిగేలా చూడాలని, ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ఓటరు హెల్ప్ లైన్ కౌంటర్ వద్దనే ఓటరు జాబితాలోని క్రమ సంఖ్య, పార్ట్ నెంబర్ ను చెక్ చేసుకోవాలని అన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని, అనవసర తప్పిదాలకు పాల్పడకూడదని సూచించారు. మైక్రో అబ్జర్వర్లు ఈ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరుపుతారని అన్నారు. ఖమ్మం జిల్లాలో పోలింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర నిఘా బృందాలు, మైక్రో పరిశీలకులు, పోలీస్, సెక్టార్ అధికారులు, ఎన్నికల వీధుల్లో ఉన్న ఇతర అధికారులు, సిబ్బంది మొత్తంగా 10907 మందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు తెలిపారు. కాగా, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు శుక్రవారం నుండి మే 8 వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ యూనిఫామ్ లు విద్యార్థులకు సకాలంలో అందజేయాలి.

**–జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.**



తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //

శనివారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులు పంపిణీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుట్టు పనిలో నైపుణ్యం కలిగిన స్వయం సహాయక బృందాలను గుర్తించి వారు విద్యార్థుల కొలతలు తీసుకొని ప్రభుత్వం నిర్దేశించిన ఆకృతుల్లో యూనిఫాం తయారు చేసి జూన్ మొదటి వారం లోగా పాఠశాలలకు అందించాలి అని తెలిపారు.విద్యార్థులను ఆకట్టుకునే రీతిలో నిర్దేశించిన ప్రకారం యూనిఫాం ఆకృతులను ఉండాలని తెలిపారు. ఒకటో తరగతి నుంచి మూడో తరగతి చదువుతున్న బాలికలకు ఫ్రాక్తో కూడిన డ్రెస్, 4, 5వ తరగతి బాలికలకు స్కర్ట్, 6వ తరగతి నుంచి 12వ తరగతి చదువుతున్న బాలికలకు పంజాబీ డ్రెస్ ఆకర్షణీయంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఒకటి నుంచి ఏడో తరగతి చదువుతున్న బాలురకు షర్ట్, నిక్కర్, 8 నుచి 12వ తరగతి బాలురకు షర్ట్, ప్యాంటుతో పాటు బూడిద రంగు చెక్స్ కలిగిన క్లాత్ నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘం ద్వారా యూనిఫాం క్లాత్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు .ఒక్కో జతకు కుట్టు కూలిగా రూ.50 చొప్పున రెండు జతలకు రూ.100 చెల్లించడానికి నిధులు కేటాయించామని తెలిపారు. ప్రతి మండలమునకు రెండు చొప్పున శాశ్వత కుట్టు మిషన్ కేంద్రాలను నెలకొల్పి 10 కుట్టు మిషన్లను పాటు చేసి నిరంతరం వాటిని నడిపించాలని మరియు ప్రతి పాఠశాలకు కుట్టు మిషన్ కేంద్రాలను సంధానం చేసి ఏకరూప చూస్తున్న కుట్టించి సరైన సమయంలో పాఠశాలకు అందించాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంపీడీవోలు మరియు ఏపీఎంలు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన, జడ్పీ సీఈఓ ప్రసూన రాణి, డీఈఓ వెంకటేశ్వర చారి, డిపిఓ చంద్రమౌళి, మైనార్టీ సంక్షేమ శాఖఅధికారి సంజీవరావు, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ అనసూర్య, ఈడీ బీసీ కార్పొరేషన్ ఇందిరా, ఇంటర్మీడియట్ అధికారిసులోచన రాణి,మరియు తదితర అధికారులుపాల్గొన్నారు.

# ఎండతీవ్రతకు విద్యుత్ మీటర్ రీడర్ల పరిస్థితి దారుణం

**-మీటర్ రీడర్ల ఆరోగ్యానికి యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలి:**
**మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దోమకొండ సునీల్ కుమార్ డిమాండ్**



వర్ధన్నపేట/తరంగాలు
వర్ధన్నపేట మండల కేంద్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఎండతీవ్రతకు విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడర్లు విలవిలలాడుతున్నారు. తప్పకుండా టైం కు పనిచేయాల్సిందేనని యాజమాన్యం ఒత్తిడి పనిచేయకపోతే ఈ ఎండలకు బ్రతికే పరిస్థితి లేదు చాలిచాలని జీతాలతొ ఇంట్లో గడవని పరిస్థితి. ఈ ఎండకాలంలోనైనా పనిదినాల పెంచాలని యాజమాన్యానికి ఎన్నోమార్లు వినతిపత్రాలు ఇచ్చిన ఎటువంటి సమాధానం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న మీటర్ రీడర్లలో ఇటీవల గురువారం రోజున ఎనిమిది మంది శుక్రవారం రోజు సాయంత్రం వరకు ఐదుగురు శనివారం మధ్యాహ్నం ముగ్గురు మీటర్ రీడర్లు వడదెబ్బకు గురై ఆసుపత్రిపాలుకావడం జరిగింది. దయచేసి ఇప్పటికైనా యాజమాన్యం మీటర్ రీడర్ల పరిస్థితిని అర్థం చేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా బిల్లింగ్ తేదీని ఏర్పాటు చేయగలరు.ఇప్పుడు ఉన్న పరిస్థితికి అనుగుణంగా తేదిని ఇవ్వగలరని వేడుకుంటున్నాము. లేని పక్షంలో మీటర్ రీడర్లకు ఆనారోగ్యంతో ఏదైనా జరిగితే వారి పూర్తి భాద్యత యాజమాన్యం వహించాలని మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దోమకొండ సునీల్ కుమార్ డిమాండ్ చేస్తున్నాం అని విలేఖర్ల సమావేశంలో తెలిపారు

# ముమ్మరంగా దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం





తరంగాలు/కేసముద్రం/
మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ మరియు కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆదేశాల మేరకు రాహుల్ గాంధీనీ ప్రధాన మంత్రిని చేయడానికి మరియు మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కేసముద్రం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్న గ్యారెంటీ ల గురించి ప్రజలకు వివరిస్తూ మరియు కేంద్ర ప్రభుత్వంహామి ఇచ్చిన పాంచ్ న్యాయూ, పచ్చీస్ గ్యారెంటీ గురించి ప్రజలకు తెలియజేస్తూ , కాంగ్రెస్ పార్టీని గెలిపించడం కొరకు కేసముద్రం గ్రామంలో ప్రతి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల అమలు చేసినటువంటి పథకాల గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిని బలరాం నాయక్ ను అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తూ విజయవంతంగా ప్రచారం జరుగుతున్నది. ఈ ప్రచారంలో భాగంగా కేసముద్రం గ్రామ పార్టీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు మాదాసు సారంగపాణి గ్రామ పార్టీ కోశాధికారి కొణతం కోటేశ్వర్ సహాయ కార్యదర్శులు బుర్ర వెంకట్ రెడ్డి, కొమ్ము వెంకన్న , కేసంద్రం మండల సీనియర్ నాయకులు మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ బండారు వెంకన్న , సంకేపల్లి నారాయణ రెడ్డి , వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు గ్రామ సీనియర్ నాయకులు కనుకుల రాంబాబు కొమ్ము శ్రావణ్ వెదల్తి మల్లేష్ , చిలుముల ఉపేంద్ర చారి బుర్ర నాగిరెడ్డి అల్లి అశోక్ కొల్లూరు శ్రీశైలం పోలేపల్లి సంజీవరెడ్డి కాటం రామ్ రెడ్డి నారాయణ పోలేపల్లి వెంకట్ రెడ్డి (వార్డు మెంబర్) మడి పెల్లి కృష్ణమూర్తి , కమటం సురేందర్, బొల్లోజు యాకాబ్రహ్మాచారి షేక్ అమీర్ మార్త మల్లయ్య వెదల్తి సారయ్య సముద్రాల మహేష్ వల్లందాసు శేఖర్ కొమ్ము రవి , గీసజాని వల్లందాస్ భాస్కర్ , గుండు సారయ్య, నిమ్మల రామకృష్ణ , గుండు అశోక్ , కదారి నాగయ్య , కొమ్ము యాకయ్య (ఆదర్శ రైతు) కొమ్ము వినయ్ , పందుల శ్రీనివాస్ , అఫ్జల్ వల్లందా సుధాకర్ మొదలైన వారు పాల్గొన్నారు.

# రెండు కోట్ల రూపాయలు ఇచ్చాను..!!

**- నన్ను మోసం చేయలేదని కేసీఆర్, హరీష్ రావు అమరవీరులస్థూపం దగ్గర ప్రమాణం చేస్తారా..?**
**-రాష్ట్రంలో ఇలా ఎంతమందిని మోసం చేసారో..**
**-కడియం శ్రీహరి అన్నింటికి సాక్ష్యం..!**
**- విసిగిపోయి, మానువేదనతో బిఆర్ఎస్ కు రాజీనామా చేస్తున్న..**
**-డోర్నకల్ మండల బిఆర్ఎస్ అద్యక్షులు నున్నా రమణ..**



తరంగాలు/ మహబూబాబాద్
మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం బిఆర్ఎస్ కు భారీ షాక్....బిఆర్ఎస్ డోర్నకల్ మండల అధ్యక్షులు నన్ను రమణ ఆ పార్టీకి రాజీనామా...మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్ రెడ్యానాయక్ ఎంపీ కవిత ప్రధాన అనుచరుడు నున్న రమణ ...ఎమ్మెల్సీ పదవి ఇస్తానని మాజీ మంత్రులు హరీష్ రావు, కేసీఆర్ మోసం చేశారు.. సత్యవతి రాథోడ్ ఎమ్మెల్యేగా విజయం కోసం నా దగ్గర డబ్బులు తీసుకున్నారు... ఎమ్మెల్సీ ఇవ్వకపోగా నా దగ్గర 2 కోట్లు తీసుకుని ముఖం చాటేశారు. మాజీ మంత్రివర్యులు హరీష్ రావు బి ఆర్ఎస్ నేత కేసీఆర్ ఇద్దరూ శిల పరీక్షలకు సిద్ధమా.. ఆర్థిక పరంగా నన్ను బాగా నష్టపరిచారు.. పదవి ఇవ్వలేదు ఎవరికి చెప్పిన పట్టించుకోవడం లేదు.. మనోవేదనకు గురై పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, మండల అధ్యక్ష పదవికి రాజీనా చేశా.. నున్న రమణ మహబూబాబాద్ మొగిలిచర్ల రోడ్డు లోనీ టీ ప్లాటినం హెటల్లో రాజీనామా.. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డి వై గిరి,తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు గొడుగు శ్రీనివాస్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యం

**-కాంగ్రెస్ నేత పరికపల్లి -ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి ని ఆదరించండి.**



తరంగాలు //వైరా టౌన్ //
కాంగ్రెస్ పార్టీ తోనే దేశ అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం కొనిజర్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నరేంద్ర మోడీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. జన్ ధన్ అకౌంట్ లు ఓపెన్ చేసి నల్లధనం వెనక్కి తీసుకొచ్చి అకౌంట్లల్లో వేస్తానన్న డబ్బులు వేయలేదని అన్నారు. ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచారని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందని అన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కేసీఆర్ కు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఖమ్మం పార్లమెంటు ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాసరావు అన్నారు.

# విద్యుత్ షాక్ తో బాలుడు మృతి



తరంగాలు/కురవి
మహబూబాద్ జిల్లా కురవి మండలం కందికొండగ్రామంలో విషాదం చోటుచేసుకుంది. వివరాలకు వెళ్తే గ్రామానికి చెందిన నిలరాపు అఖిల్ (15) విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు విద్యుత్ శాఖ రాగా దానిని తాగిన క్రమంలో మృతి చెందాడు. కాగా అఖిల్ ఈ సంవత్సరమే పదవ తరగతి పూర్తి చేసుకున్నాడు.ధ

# బీజేపీకి ఓటేస్తే బానిస బతుకులు ఖాయం

**-ఆలోచించి ఓటేయాలని మంత్రి సురేఖ పిలుపు**



తరంగాలు-సంగారెడ్డి,
బీజేపీకి ఓటేస్తే బానిస బతుకులు అవుతాయని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఒక్కసారి ఆలోచన చేసి ఓటు వేయండని కోరారు. ప్రైవేటీకరణను పెంచి పోషిస్తున్న ప్రధాని మోదీకి పేదల కష్టాలు, సంక్షేమం, చదువులు, వైద్యం కనిపించవన్న ÷ర్ అయ్యారు. సంగారెడ్డిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం ఆదాని, అంబానీలకు ఏం కావాలో అని మాత్రమే మోదీ చూస్తారని విమర్శించారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలోనే అనేక పరిశ్రమలను మెదక్ లో నెలకొల్పారని చెప్పారు. రాజీవ్ గాంధీ హాయంలోనే ఐటి రంగానికి బీజం పడిందని చెప్పారు. 25 ఏళ్లు వెనుకబాటుకు గురైన మెదక్ ప్రాంత అభివృద్ధి కాంగ్రెస్ ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం కృషి చెయండని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తుందని మంత్రి కొండా సురేఖ చెప్పారు.

# రైతును రాజును చేసింది కెసిఆర్

**-సమన్వయ కర్త నందిమల్ల అశోక్**



తరంగాలు- వనపర్తి
పార్లమెంట్ అభ్యర్థి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా పర్వతాపూర్ గ్రామములో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఉపాధి హామీ కూలీలను మరియు ప్రజలను ఉద్దేశించి సమన్వయ కర్త నందిమల్ల అశోక్ ప్రసంగిస్తూ కె.సి.ఆర్,నిరంజన్ రెడ్డి హయాములో ప్రజల వలసలు ఆగి పాడిపంటలతో,సుఖసంతోషాలతో ఉన్నారని కాంగ్రెస్ అయిదు నెలల పాలనలో పంటలు ఎండిపోతున్నాయని నీళ్ళు లేక ఎండిన పంటలు పశువులకు మేతగా వేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు గ్రామాల్లోకి వచ్చినప్పుడు ఇచ్చిన హామీలు రైతు భీమా,రైతు బంధు,రైతు ఋణ మాఫీ ,మహిళకు 2500రూపాయలు, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం,గ్యాస్ సబ్సిడీ,ఉచిత కరెంటు,యువతకు నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించాలని అన్నారు. ప్రజలు స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోయామని మళ్ళీ కెసిఆర్ రావాలని కోరార ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మల్లారెడ్డి,నర్సిములు ,సురేందర్, అమరేందర్ ,నవీన్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# మహబూబాద్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ కి మాతృవియోగం



తరంగాలు /మహబూబాబాద్
మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలం నాయక్ కి మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి లక్ష్మీబాయి(100) అనారోగ్యంతో బాధపడుతూ మధ్యాహ్నం 2:45 నిమిషాలకు వరంగల్ నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో తుది శ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల ఉమ్మడి జిల్లా పరిధిలోని కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు సంతాపం తెలుపుతున్నారు. అంతక్రియలు వరంగల్ లో జరుగనున్నాయి.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# వచ్చే 30 ఏళ్లు దేశ భవితను తేల్చే ఎన్నికలివి

-సీనియర్ జర్నలిస్ట్ రాకా సుధాకర్
-విద్యావంతుల సమావేశానికి భారీ స్పందన



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

ఈ పార్లమెంట్ ఎన్నికలు వచ్చే 30 ఏళ్ల భారతదేశ భవితను నిర్ణయిస్తాయని, దేశాన్ని అగ్రగామిగా నిలిపే సమర్థ నాయకత్వాన్ని ప్రజలు ఎన్నుకోవాలని ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, సీనియర్ జర్నలిస్టు, అనువాదకుడు, వక్త రాకా సుధాకర్ రావు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు అత్యంత కీలకమైన ఎన్నికలు. ఇది భారత్ కు,ఇండియాకు మధ్య జరిగే పోరాటం. ప్రతి ఒక్కరు జాగ్రత్తగా అలోచించి సమర్థమైన, బలమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలినీ శుక్రవారం రాత్రి జరిగిన విద్యావంతుల సమావేశంలో అన్నారు.భారతీయ జనతా పార్టీకి ఎందుకు ఓటు వేయాలి?' అన్న అంశంపై విద్యావంతులు, మేధావులు, ఆలోచనాపరులను ఉద్దేశించి ప్రసంగించారు. పన్నెండేళ్ల పాటు ఈశాన్య భారతంలో పూర్తిస్థాయి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రచారక్ గా బాధ్యతలు నిర్వహించి, 20 ఏళ్లకు పైగా తెలుగు, ఇంగ్లీష్ పత్రికల్లో పనిచేసిన రాకా సుధాకర్ రావు ప్రసంగం వినడానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా లో వివిధ ప్రాంతాల నుంచి 600 పైగా హాజరయ్యారు. జన శక్తి ప్రభావం రాజకీయ గతిని మారుస్తుందని, నరేంద్ర మోడీ ని బలోపేతం చేస్తే భారత్ విశ్వగురువుగా, జగజ్జేతగా మారుతుందని అన్నారు. 'చిన్న చిన్న ప్రయత్నాలతో పెద్ద పెద్ద ఫలితాలు వస్తాయి. విద్యావంతులు, మేధావుల వంటి ఆలోచనా పరులు సమాజంలో చైతన్యాన్ని రగిల్చే పవిత్ర కార్యంలో కీలక భూమిక పోషించాలి. ఓట్ (ఓటు వేయడం), సపోర్ట్ (మద్దతు తెలపడం), ప్రమోట్ (ప్రచారం చేయడం) మీద దృష్టి కేంద్రీకరించాలి అన్నారు. దేశ సమగ్రాభివృద్ధికి పాటుపడుతూ, వ్యాక్సిన్ తో ప్రపంచాన్ని ఆదుకుని, వీసాలు ఇవ్వనన్న దేశాలు ఎర్ర తివాచీలు పరిచేలా చేసిన మోడీ నాయకత్వం అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. చరిత్రను మార్చే సామర్థ్యం జన శక్తికి ఉందని, 2024 లో భారత్ గెలుస్తుందా? ఇండియా గెలుస్తుందా? అన్నది ప్రజలు తేల్చాలన్నారు. అయోధ్యలో రామ మందిరం విషయంలో ప్రగతి సాధిస్తున్న ప్రతిసారీ దేశంలో ప్రగతి జరిగిందని, ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ మూడో స్థానానికి చేరుకోనున్నదని అన్నారు. అయోధ్యలో కరసేవకు రెండు వేల మందిని పంపిన ఖమ్మం జిల్లా ప్రజలు విజ్ఞతతో అలోచించి మోడీ ని, ప్రతినిధిగా ఖమ్మం అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ను ఎన్నుకోవాలని అన్నారు. ఖమ్మంలో సమస్యలకన్నా అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని వినోద్ రావు అన్నారు. "గడిచిన పదేళ్లలో ఖమ్మం అనుకున్న అభివృద్ధి చెందలేదు. ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమ గానీ, ఐఐటీ వంటి విద్యా సంస్థ గానీ, వ్యవసాయానికి ఉపకరించే సంస్థలు గానీ లేవు. అక్కడ ఇచ్చేందుకు మోడీ ఉన్నారు. తెచ్చేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. ఒక సారి బీజేపీ కి అవకాశం ఇవ్వండన్నారు. ఈ కార్యక్రమంలో డా: గోంగూర వెంకటేశ్వర్లు (జివి) శ్రీ రక్ష హాస్పిటల్ డా: శీలం పాపారావు, శీలమ్స్ హాస్పిటల్ డా శెట్టిపల్లి నాగేశ్వరరావు, నారాయణ హాస్పిటల్ డా: కావ్య చంద్ యాలముడి మోతుకురి నారాయణ రావు జిల్లా అధ్యక్షులు, సేవా భారతి వెంపటి లక్ష్మీనారాయణ మాజీ అధ్యక్షుడు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఖమ్మం మాజీ గవర్నర్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ చంద్ర రాజేంద్ర ప్రసాద్, జిల్లా అధ్యక్షులు, ప్రజ్ఞా భారతి శివరాజు శ్రీనివాసరావు భారతీయ నజ్దార్ సంఘ్, ఖమ్మం జిల్లా కె. శ్రీనివాసరావు, స్వదేశీ జాగరణ్ మంచ్ కేశవ్ పటేల్, పటేల్ సమాజం చైన్ సింగ్, రాజస్తాన్ సమాజం, ఖమ్మం డా:తోటకూర అంజమ్మ మానవ హక్కుల సంఘం, ఖమ్మం మరియు నేషనల్ కన్వీనర్ సఖి కనగంటి నాగమణి, అధ్యక్షురాలు, దుర్గా వాహిని ఊరే సురేందర్, రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయి హోర్కార శ్రీరాంరావు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాద పరిషత్ నేరెళ్ళ శ్రీనివాసరావు జిల్లా అధ్యక్షులు భారతీయ వికాస్ పరిషత్ మరియు అధ్యక్షులు జిల్లా బార్ అసోసియేషన్, ఖమ్మం సుగ్గల వెంకటేశ్వరరావు గుప్త జిల్లా కార్యదర్శి, న్యాయవాద పరిషత్ నామవరపు శ్రీనివాస శర్మ జిల్లా అధ్యక్షుడు, అఖిల భారతీయ గ్రాహక్ పంచాయత్ గోళ్ళమూడి సత్యప్రసాద్, న్యాయవాది ఆమనగంటి వెంకటరమణ, న్యాయవాది నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు, న్యాయవాది వేములపల్లి రాంబాబు, న్యాయవాది పసుమర్తి లలిత, న్యాయవాది గెల్లా టాండన్, సీనియర్ ఆడిటర్ తోకల రవి కుమార్ ఆడిటర్ మరియు కార్యదర్శి, భారతీయ వికాస్ పరిషత్ గోళ్ళముడి మల్లిఖార్జున శర్మ విశ్రాంత ఉపాధ్యాయుల రాష్ట్ర కో కన్వీనర్ వక్కలంక సుబ్రహ్మణ్యం మేకల బిక్షమయ్య, ఏంబి గార్డెన్స్ కొలిపాక శ్రీదేవి, న్యాయవాది మట్టా దుర్గాప్రసాద్ రెడ్డి కాందూరి ఆదిత్య సరస్వతికుమార్,జ్యోతిష్యుడు కీసర జయపాల్ రెడ్డి, సామాజిక సమరసతా వేదిక మందడపు ప్రభాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# గెలుపు బాటలో మాజీ కేంద్రమంత్రివర్యులు పోరిక బలరాం నాయక్

-బలరాం నాయక్ గెలుపు కొరకు విస్తృతంగా ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి భూక్య బాలు నాయక్





**తరంగాలు/ మహబూబాబాద్**

మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ గెలుపు ఆకాంక్షిస్తూ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ బలరాం నాయక్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విన్నపించారు. బలరాం నాయక సుమారు మూడు లక్షల పైచిలుకు మెజార్టీతో గెలిచి మరోసారి కేంద్ర మంత్రి అవుతారున్నారు. మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముఖ్య బాలునాయక్,వారి బృందం ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటా వాడ వాడలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భార్యని గారితో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తే కుల మత ప్రాంతీయ వర్గ బేధం లేకుండా అందరికీ సమన్యాయం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే జాతీయ సంపాదన బీజేపీ లోతులైన అందానీ, అంబానీ కుటుంబాలకు కట్టపెట్టారున్నారు. స్వల్ప కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూపరిపాలన అందిస్తున్నారని తెలంగాణ ప్రజలకు సంతోషంగా ఉంటారని రాహుల్ గాంధీ ప్రధానిగా చేయడమే దేశం అత్యధిక ప్రజలు కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 14 స్థానాల్లో విజయం సాధిస్తుందని వాల్ వన్ సైడ్ గా ఉందని కొన్ని స్థానాల్లో బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు డిపాజిట్ గల్లంతు ఖాయమని తెలిపారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**తరంగాలు-వనపర్తి**




విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రిన్సిపాల్ మరియు సెషన్స్ కోర్టు జడ్జి ఎం. ఆర్. సునీత అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సురేష్ అధ్యక్షతన అన్యువల్ డే ఫంక్షన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ మరియు సెషన్స్ కోర్టు జడ్జి ఎంఆర్ సునీత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సురేష్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు అందిస్తున్న కోర్సులు, విశిష్ట సేవలు, మరియు కళాశాల విద్యార్థులు సాధించిన విజయాల గురించి యాన్యువల్ రిపోర్ట్ ని చదివి వివరించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, వనపర్తి మహిళా కళాశాలలో ఎంతో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాబోధనలు జరగడం విద్యార్థులకు అదృష్టమని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయులు, అధ్యాపకుల పాత్ర ఎంతో కీలకమైందని, ప్రతి అధ్యాపకుడు ఎంతో శ్రమించి విద్యార్థులకు తమ జ్ఞానాన్ని ధారపోస్తారని, దానిని సద్వినియోగం చేసుకున్న ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, కళాశాల అధ్యాపకులకు, వనపర్తి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని స్ఫూర్తి నింపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎస్ సురేష్, వైస్ ప్రిన్సిపల్ డా. వెంకటప్రసాద్ మరియు ఆధ్యాపక బృందంతో కలిసి వనపర్తి జిల్లా ప్రిన్సిపాల్ %డ% సెషన్స్ కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి ఎం. ఆర్. సునీత ను శాలువాతో ఘనంగా సన్మానించి బోకే ను అందించారు. అనంతరం అకాడమిక్ లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.విద్యార్థుల సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు గురై శుక్రవారం మృతి చెందిన బోడా శివరాం కుటుంబానికి ప్రగాఢ

-సానుభూతిని వ్యక్తపరిచిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.



**తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //**

శుక్రవారం ములకలపల్లి మండలం ఒడ్డు రామవరం గ్రామంలో వరి కళ్ళం దగ్గర కాపలా ఉన్న శివరాం పై పిడుగు పడటంతో శివరం అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి గుగులోతు శ్రీను గాయాలపై చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ మృతి చెందిన బోడ శివరాం కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మృతి చెందిన బోడ శివరాం కుటుంబాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు శనివారం పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంఘటన ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిందని బాధిత కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు, ఎన్నికలను నియమావళిని అనుసరించి భాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటన లో తెలిపారు.

## విద్యుత్ భద్రత మరియు పొదుపు వారోత్సవాలు



**తరంగాలు/కేసముద్రం/**

కేసముద్రం సబ్ డివిజన్లో విద్యుత్ భద్రత మరియు పొదుపు వారోత్సవాలు శనివారం మహబూబాబాద్ సూపరింటెండింగ్ ఇంజనీర్ జనగాం నరేష్, చేతుల మీదుగా ఘనంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. భద్రత సూత్రాలు అందరు పాటించాలని భద్రత పాటించకపోవడం వలన జరిగే ఆనార్ధల గురించి వివరించారు. భద్రత సూత్రాల గురించి వివరిస్తూ సమయం యొక్క ప్రాముఖ్యన్ని వివరించారు. ఒక ప్రాబ్లం కి సొల్యూషన్ ఇవ్వడానికి అక్కడ పని చేసే వ్యక్తి కి , ఏ ఎస్ కె, ఆ యొక్క పని పైన సరైన అవగాహన పనితనము ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ డి ఈ, పి.విజయ్ కుమార్ , ఏ డి ఈ, శ్రీనివాసులు, ఏ ఈ, రాజు, ఏ ఈ శశిధర్ సబ్ ఇంజనీర్ కరుణాకర్ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో ల్యాండ్రి షాప్ దగ్ధం

-2 లక్షల ఆస్తి నష్టం



**తరంగాలు-పదరా**

పదరా మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ తో ల్యాండ్రీ షాప్ దద్దమైన సంఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే బాధితుల కథనం మేరకు మండల కేంద్రానికి చెందిన భోగరాజు చిన్న బాలింగం ల్యాండ్రి షాప్ తో పాటు కిరాణం షాప్ నడుపుతూ జీవనం కొన సాగిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం సమయంలో అకస్మాత్తుగా షాపులో మంటలు చెలరేగి షాపులోని సమాను,లాండ్రీ బట్టలు ,20 వేల రూపాయలు దగ్ధం అయినట్లు తెలిపారు. దాదాపు 2 లక్షలు ఆస్తి నష్టం జరిగిందని అన్నారు.జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న పాప్ ప్రమాద వశాత్తూ కాలిపోవడం తో దిక్కు తోచని స్థితిలో ఉన్నామని వాపోయారు.ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకుని ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు.

# మంగళసూత్రం విలువ తెలుసా

### -ప్రధాని మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ దానం



**తరంగాలు-హైదరాబాద్,**
ఆడవారు పవిత్రంగా భావించే మంగళసూత్రం విలువ ప్రధాని మోదీకి ఏమి తెలుస్తుందని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ ఎద్దేవా వేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలు మంగళసూత్రాలు అమ్ముకోవాలని ప్రధాని చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. శనివారం బంజారాహిల్స్ లోని లేక్ వ్యూ బంజారాలో నిర్వహించిన ఖైరతాబాద్ డివిజన్ కార్యకర్తల సమ్మేళనా నికి దానం నాగేందర్‌తో పాటు కార్పొరేటర్ పి.విజయారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. అబ్‌కి బార్ 400 అని ప్రధాని మోదీ పిలుపునిస్తున్నారని, ఇలా సీట్లు వస్తే చైనా, రష్యా అధ్యక్షుల మాదిరి రాబోయే 20సంవత్సరాలు తానే ప్రధాన మంత్రిగా ఉండాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. కానీ ప్రజలు ఈ విషయం పసిగట్టి బీజేపీకి కాకుండా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపిస్తున్నారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాలకు చేయూతనందించేందుకు రిజర్వేషన్‌లు ఏర్పాటు చేస్తే వాటిని ఎత్తేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న వ్యక్తి సికింద్రాబాద్ పార్లమెంట్‌కు ఏం చేయలేదని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. ఇలాంటి వారికి బుద్ధి చెప్పేందుకే సీఎం రేవంత్‌రెడ్డి తన లాంటి ప్రజా నాయకుడికి టికెట్ ఇచ్చారని దానం పేర్కొన్నారు. అన్ని వర్గాల సమస్యలు తెలిసిన తనకు ఓటు వేసి గెలిస్తే అభివృద్ధికి పునాదులు వేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ పి.విజయారెడ్డి మాట్లాడుతూ ఖైరతాబాద్ అంటే కాంగ్రెస్ కంచుకోట అని రాబోయే ఎన్నికల్లో అందరూ ఐక్యమత్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నారికెళ్ల నరేష్, దన్‌రాజ్‌రాథోడ్, వంశీ పాల్గొన్నారు.

# చలో కల్వకుర్తి



**తరంగాలు-ఆమనగల్లు**
రోజున పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేవైఎం ఆధ్వర్యంలో యువ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తమిళనాడు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు అన్నమలై విచ్చేస్తున్నారు బిజెపి నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ కి మద్దతుగా కల్వకుర్తి పట్టణంనికి విచ్చేస్తున్నారు కార్యక్రమంలో భాగంగా రోడ్ షో నిర్వహించడం జరుగుతుంది అదేవిధంగా బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమానికి బీజేవైఎం నాయకులు బిజెపి కార్యకర్తలు నవ యువ ఓటర్లందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన కోరుతున్నాం సమయం మధ్యాహ్నం 1 గంటల కి ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి భగీరథ బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కండె సాయి కల్వకుర్తి బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పద్మా అనిల్ ఆమనగల్ మండల అధ్యక్షులు వరికుప్పల శ్రీనివాస్ మున్సిపాలిటీ కన్వీనర్ నాగిళ్ల సందీప్ కడ్తాల్ మండల ప్రధాన కార్యదర్శి ధనరాజ్ కార్యదర్శి మహేష్ యాదవ్ అజిత్ కుమార్ పాల్గొన్నారు

# చురుకుగా పోస్టల్ బ్యాలెట్

### -ఓటు హక్కు వినియోగించుకున్న ఉద్యోగులు



**తరంగాలు-విజయవాడ,**
ఉద్యోగస్తుల కోసం ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ శనివారం ఉదయం 10 గంటలకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ప్రారంభమైంది జిల్లాలో పనిచేస్తున్న ఏపీవోలు, పీవోలు, మైక్రో అబ్జర్వర్లు, వీరితోపాటు జిల్లాలోని వివిధ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నవారు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలీసులకు ఆదివారం ఓటింగ్ ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి ఎస్ ఢిల్లీ రావు తెలిపారు.శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాల వద్ద గందరగోళం నెలకొంది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో వచ్చారు. పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభించాల్సి ఉండగా.. సిబ్బంది రాక ఆలస్యం కావడంతో 9.30 గంటల వరకు కేంద్రాన్ని తెరవలేదు. పోలింగ్ కేంద్రం తెరిచాక ఒకేసారి అధిక సంఖ్యలో ఉద్యోగులు లోపలికి ప్రవేశించారు. దీంతో గందరగోళం నెలకొంది. బూత్‌లోని పోలింగ్ కంపార్ట్‌మెంట్‌లోకి ముగ్గురు, నలుగురు ఒకేసారి వెళ్లడం గమనార్హం. దీంతో రహస్యంగా వేయాల్సిన ఓటును.. ఓపెన్‌గానే వేశారు. మరోవైపు వైకాపా నాయకులు పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. కొందరు ఉద్యోగులను ప్రలోభాలకు గురిచేసేందుకు యత్నించారు. ఇంత జరుగుతున్నా అక్కడ పోలీసులు కనిపించలేదు.

# డీకే అరుణ సమక్షంలో
# భారతీయ జనతా పార్టీలో భారీ చేరికలు

-షాద్ నగర్ బి ఆర్ ఎస్ కు భారీ షాక్
-సొంతగూటికి చేరుకున్న బి ఆర్ఎస్ నాయకులు
-యువ నాయకులు 30 మంది అరుణమ్మ సమక్షంలో బిజెపిలో చేరిక



**తరంగాలు-షాద్నగర్**
షాద్ నగర్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరిన క్యామ మహేష్ అతని అనుచరులు నరేంద్ర మోడీ పదేళ్ల అభివృద్ధి చేసి యువత భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని రానున్న కాలంలో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీకి అధికారం వస్తుందని ఆయన సూచించారు మహబూబ్ నగర్ పార్లమెంటు కూడా భారతీయ జనతా పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తున్నారని ఆయన అన్నారు పేద ప్రజల మద్దతు యువత మద్దతు పూర్తిగా బిజెపి వైపు ఉందని అన్నారు క్యామ మహేష్ తో పాటు భారతీయ జనతా పార్టీలో చేరిన వారు క్యామ శ్రీనివాస్. అభిరామ్. యాదగిరి. ప్రవీణ్ కుమార్. కర్ణకోట శ్రీకాంత్. పోచంపల్లి దేవేందర్. జతపల్లి మణికంఠ. రాఘవేందర్. హరికుమార్. కృష్ణ. వినోద్. క్యామ చిన్న. కిషోర్. ర్యా కల శివకుమార్. ఢిల్లీ సతీష్. ఓంకార్ పిట్టల. తాళ్ల శివ.. రమేష్. మారుతి. శేఖర్. సంతోష్. పాము శేఖర్ రెడ్డి. విశ్వం తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కేశంపేట వైస్ ఎంపీపీ నరసింహ యాదవ్ రమేష్ రెడ్డి గారు కుమారగుప్త కంచుకోట మహేష్ వెంకటేష్ అనేమోని కృష్ణ అనిల్ గౌడ్ మహేష్ నరేందర్ రెడ్డి రాజశేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు

# భూమిమీద సంపూర్ణ హక్కులు రైతన్నలకే

-ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఉద్దేశ్యం కూడా ఇదే
-తప్పుడు ప్రచారాలతో ప్రజల్లో గందరగోళం
-భూములు ఇవ్వడమే తప్ప తీసుకోవడం తెలియదు
-హిందూపురం ప్రచారంలో జగన్ స్పష్టీకరణ



**తరంగాలు-హిందూపురం**
భూమిమీద సంపూర్ణ హక్కులు రైతన్నలకు కల్పించడమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఉద్దేశమని భూములు లాక్కోవడానికి కాదని వైసీపీ అధినేత జగన్ ప్రకటించారు. మీ బిడ్డ భూములు లాక్కోడని ఇస్తాడని ప్రజలకు హామీ ఇచ్చారు. హిందూపురంలో ఎన్నికల బహిరంగసభలో జగన్ ప్రసంగించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ ఐవీఆర్ఎస్ కాల్స్ చేస్తూ దిక్కుమాలిన రాజకీయం చేస్తున్నారు. ?మీ బిడ్డ జగన్ భూములు ఇచ్చేవాడే కానీ భూములు లాక్కునే వాడు కాదు. దిక్కుమాలిన రాజకీయాలు చేస్తున్న చంద్రబాబు అసలు నువ్వు మనిషివేనా అని మండిపడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనేది రాబోయే రోజుల్లో గొప్ప సంస్కరణ అవుతుందని.. భూ వివాదాల వల్ల రైతులు, ప్రజలందరూ కూడా అధికారులు, కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉందన్నారు. కానీ, అలా ఎవరూ కూడా ఎవరి చుట్టూ తిరిగాల్సిన పరిస్థితి రాకూడదని.. ఇప్పుడు చేస్తున్న సర్వే పూర్తైన తర్వాత ?ఈ భూములపై ఎలాంటి వివాదం లేదని ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందన్నారు. ఇలా ఇచ్చే ల్యాండ్ టైటిల్స్ కు ఇన్సూరెన్స్ కూడా ప్రభుత్వం చేస్తుందన్నారు. రైతులు తరఫున, భూ యజమానుల తరఫున ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుంది, వారి పక్షాన నిలబడుతుందని హామీ ఇచ్చారరు. ?ఇది చేయాలంటే ?మొదటగా రాష్ట్రవ్యాప్తంగా సర్వే పూర్తి కావాల్సి ఉందన్నారు. బ్రిటీష్ కాలం తర్వాత.. ఇప్పుడు వందేళ్ల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఎకరాను సర్వే చేయిస్తున్నామని. సరిహద్దు రాళ్లు పెడుతున్నాం.. రికార్డులన్నీ అప్డేట్ చేస్తున్నామన్నా?. రైతన్నలకే పదిలంగా హక్కు పత్రాలు పంపిణీచేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పూర్తిగా 17 వేల రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేస్తాం. అప్పుడు ప్రతి రైతన్న దగ్గర, ప్రతి ఒక్కరి దగ్గర వాళ్ల భూములకు సంబంధించిన పక్కా రికార్డులు ఉంటాయి. ?పూర్తి హక్కులతో రికార్డ్స్ అప్డేట్ అవుతాయి, సబ్ డివిజన్లు కూడా అవుతాయి. ఆ తర్వాత రైతులకు ఇచ్చే సంపూర్ణ హక్కులకు ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందన్నారు. ఈ మొత్త అంశంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని జగన్ మండపడ్డారు. ఫిజికల్ డాక్యుమెంట్లు ఇవ్వడం లేదంటూ మరో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇప్పటివరకు కార్డ్-2 సాఫ్ట్ వేర్ తో 9 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగాయి. రిజిస్ట్రేషన్లు చేసిన తర్వాత భూయజమానులకు డాక్యుమెంట్లు ఇవ్వడం జరిగింది. దేశవ్యాప్తంగా కార్డ్-2 సాఫ్ట్ వేర్ అమలు జరుగుతోంది. పత్రాలల్లో తప్పులు ఉండకూడదని ఆన్‌లైన్‌లో అందుబాటులోకి ఫార్మాట్ తీసుకొచ్చాం.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే తనను చంపినట్టే

-మోత్కుపల్లి నర్సింహులు భావోద్వేగం
-ఇందిరా పార్క్ వద్ద నిరసన దీక్ష




**తరంగాలు-హైదరాబాద్,**
పార్లమెంటు ఎన్నికల్లో తమ సామాజికవర్గానికి ఒక్క ఎంపీ టికెట్ కూడా ఇవ్వకపోవడంపై మాదిగలు మండిపడ్డారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే తనను చంపినట్టే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించలేదని మోత్కుపల్లి నర్సింహులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మనల్ని ఎందుకు గుర్తించడం లేదంటూ కంటతడిపెట్టారు. అందరూ ఏకమై ఈ ఎన్నికల్లో మాదిగల బలమేంటో కాంగ్రెస్‌కు తెలిసేలా చేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి పుట్టకముందే తాను ఎమ్మెల్యేను అని.. రేవంత్ బెదిరింపులకు బెదిరేది లేదని స్పష్టం చేశారు. తమకు గౌరవం ఇవ్వకపోతే కాంగ్రెస్‌ను పాతిపెడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎస్సీల వర్గీకరణ చేయలేకపోయిందని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎంపీ సెగ్మెంట్లతో పాటు, కంటోన్మెంట్‌లో ఒక్క టికెట్ కూడా మాదిగలకు కేటాయించలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన వివేక్, కడియం కుటుంబానికి కూడా టికెట్లు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి కుమార్తె కావ్య ఎంపీ టికెట్ తెచ్చుకునేంతవరకు కూడా ఆమెకు కాంగ్రెస్ పార్టీలో కనీసం సభ్యత్వం కూడా లేదని తెలిపారు. అలాంటప్పుడు కాంగ్రెస్‌కు మాదిగలు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. మాదిగలను కాంగ్రెస్ అవమానపరిచిందని మండిపడ్డారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మాదిగలు, బీసీలు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈసీ అనుమతితోనే మహాధర్నా చేస్తున్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ దీక్షపై కూడా మందకృష్ణ మాదిగ మండిపడ్డారు.

# దాడులు, దోపిడీలే లక్ష్యంగా పాలన

### -డబుల్ డి ప్రభుత్వం అంటూ పవన్ విమర్శలు

**తరంగాలు-గుడివాడ,**
జగన్‌ది డబుల్ డి (దాడులు, దోపిడీలు) ప్రభుత్వమని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ విమర్శించారు. దాడులు, దోపిడీలు, బూతులు తప్ప ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. కృష్ణా జిల్లా గుడివాడలో నిర్వహించిన వారాహి విజయభేరి సభలో ఆయన మాట్లాడారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల ఆస్తులు కాజేయాలని వైకాపా నేతలు చూస్తున్నారని ఆరోపించారు. ప్రజలు తమ ఆస్తులు కాపాడుకోవాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావాలన్నారు.





## ప్రభాస్ ప్రేమకథా చిత్రమ్

గడిచిన కొన్నేళ్లల్లో ప్రభాస్ సరైన ప్రేమకథలో నటించలేదు. అన్ని యాక్షన్ తరహా చిత్రాలే. ఇప్పుడు ప్రేమకథకి ముహూర్తం కుదిరింది. జులై నుంచే ఆయన కొత్త ప్రేమాయణం మొదలు పెట్టనున్నారు. ప్రస్తుతం కల్కి 2898 ఎడి', 'సలార్ 2' 'రాజాసాబ్' చిత్రాలతోపాటు కన్నప్పలో అతిథి పాత్రలో కనిపించనున్నారు. వీటితోపాటు ఓ లవ్‌స్టోరీ చేయడానికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. హను రాఘవపూడి దర్శకత్వంలో.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ సినిమాని నిర్మిస్తోంది. ఇప్పటికే స్క్రిప్ట్ పక్కాగా సిద్ధమైనట్టు సినీ తెలిసింది. ప్రేమ ప్రధానంగా సాగే పీరియాడిక్ యాక్షన్ కథతో ఈ చిత్రం ఉండబోతున్నట్టు సమాచారం. 'సీతారామం' తర్వాత హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. కథానాయిక ఎంపిక పక్రియ జరుగుతోంది. మరో పక్క మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా జరుగుతున్నాయని సమాచారం. ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న 'కల్కి 2898 ఎ.డి' జూన్ 27న విడుదల కానుంది.



## అ హీరోతో ఈ భామ ప్రేమలో ఉందా...

తెలుగమ్మాయి శోభితా ధూళిపాళ్ల ఇప్పుడు బాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్?గా దూసుకుపోతుంది. బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు చేస్తూ నటిగా ప్రశంసలు అందుకుంటుంది. తెలుగమ్మాయి అయినా టాలీవుడ్ లో తక్కువే సినిమాలే చేసింది. కానీ అటు బాలీవుడ్, హాలీవుడ్ లో ఓ ఇమేజ్ క్రియేట్ చేసింది. అక్కడ వరుస ఆఫర్స్ అందుకుంటూ తన సత్తా చాటుతుంది. అయితే ఎప్పుడూ వైవిధ్యమైన సినిమాలు, సిరీస్ చేస్తూ నటిగా ఓ వెలుగు వెలుగుతుంది శోభితాకు సంబంధించి నిత్యం ఏదోక వార్త నెట్టింట వైరలవుతుంది. ముఖ్యంగా హీరో నాగచైతన్యతో శోభితా ప్రేమలో ఉందంటూ రూమర్స్ వినిపిస్తుంటాయి. చాలా కాలంగా వీరి రిలేషన్ షిప్ లో ఉన్నారని%@% అలాగే వెకేషన్స్ కూడా వెళ్లారంటూ ఫోటోస్ వైరలయ్యాయి. ఇక ఇటీవలే మరోసారి శోభితా, చైతూ కలిసి వెకేషన్ వెళ్లారంటూ నెట్టింట ప్రచారం నడిచింది. ఇద్దరూ కలిసే వెళ్లారంటూ కొన్ని ఫోటోస్ కూడా షేర్ చేశారు. అయితే ఈ రూమర్స్ పై ఇప్పటివరకు వీరిద్దరు స్పందించలేదు. కానీ తాజాగా తన ఇన్ స్టాలో ఆసక్తికర పోస్ట్ చేసింది "ఐయామ్ నాట్ ఎవ్రీవన్ కప్ ఆఫ్ చాయ్.. అండ్ దట్స్ ఓకే" అంటూ ఓ పోస్ట్ చేసింది. అంటే నేను అందరికీ నచ్చకపోయినా నాకేం పర్లేదు అని అర్థం. ప్రస్తుతం శోభితా చేసిన పోస్ట్ నెట్టింట వైరలవుతుంది.. ఇటీవల తమ గురించి వచ్చిన రూమర్స్ పైనే శోభితా ఇలా ఇన్ డైరెక్ట్ గా రియాక్ట్ అయ్యిందంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే సమంత స్టైలిస్ట్ ప్రీతమ్ జుకల్కర్ శోభితా పోస్ట్ పై రియాక్ట్ అయ్యాడు. నేను కూడా నా విషయంలో అలాగే ఫీలవుతుంటాను అంటూ రిప్లై ఇచ్చాడు. దీంతో ఇప్పుడు వీరిద్దరి కామెంట్ వైరలవుతుంది. అడివి శేష్ నటించిన గూఢచారి, మేజర్ సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. నటనపరంగా మంచి మార్కులే కొట్టేసిన శోభితాకు అనుకున్నంత గుర్తింపు మాత్రం రాలేదు. ఇటీవల రామన్ రాఘవన్ 2.0, పొన్నియన్ సెల్వన్ 1, ఘోస్ట్ స్టోరీస్ వంటి ప్రాజెక్టులతో ప్రేక్షకులను అలరించింది. మేడ్ ఇన్ హెవన్, ద నైట్ మేనేజర్ వెబ్ సిరీస్ లతో పాన్ ఇండియా ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఇటీవలే మంకీ మ్యాన్ సినిమాతో హాలీవుడ్ లోకి ఎంట్రీ




## విజయ్ దేవరకొండ కొత్త సినిమా ప్రకటన

రాజావారు రాణిగారు సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చాడు దర్శకుడు రవికిరణ్ కోలా. కిరణ్ అబ్బవరం హీరోగా, రహస్య గోరక్ హీరోయిన్‌గా 2019లో వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని నమోదు చేసింది. ఇక తన మొదటి సినిమాతోనే సక్సెస్ అందుకున్న కిరణ్, ఇప్పుడు వరుస అవకాశాలతో దూసుకుపోతున్నాడు. ఇదిలా ఉంటే ఈ సినిమా దర్శకుడు రవికిరణ్ కోలా తన కొత్త ప్రాజెక్ట్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్స్ సంస్థ అయిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ తన కొత్త ప్రాజెక్ట్‌ను రవికిరణ్ కోలాతో చేయబోతున్నట్లు గతేడాది సోషల్ మీడియాలో ప్రకటించింది. అయితే ఈ ప్రకటన వచ్చిన అనంతరం కొత్తగా ఎటువంటి అప్‌డేట్‌ను ఇవ్వలేదు. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకుంది. రవికిరణ్ కోలా దర్శకత్వంలో వచ్చే ఈ ప్రాజెక్ట్‌లో రౌడీ హీరో విజయ్ దేవరకొండ హీరోగా నటించబోతున్నాడు. రూరల్ యాక్షన్ డ్రామాగా రాబోతున్న ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను మే 09న ప్రకటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్ సంబంధించి మరిన్ని అప్‌డేట్‌ల కోసం చూస్తూనే ఉండండి అంటూ శ్రీ వెంకటేశ్వర బ్యానర్ సోషల్ మీడియాలో రాసుకోచ్చింది.

## అందం అద్భుతంగా మారడమంటే ఇదేనేమో..

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా విశ్వంభర. బింబిసార సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న డైరెక్టర్ వశిష్ట ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. కొన్ని నెలల క్రితమే ఈ మూవీ రెగ్యూలర్ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. ఇందులో చిరు జోడిగా త్రిష నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే షూటింగ్ సెట్ లో అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. స్టాలిన్ వంటి సక్సెస్ ఫుల్ మూవీ తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న సినిమా ఇది. భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీపై ఇప్పటికే పాజిటివ్ బజ్ నెలకొంది. చాలా సంవత్సరాల తర్వాత చిరు నుంచి వస్తోన్న భారీ ఫాంటసీ థ్రిల్లర్ మూవీ కోసం ఈ సినిమా కోసం అడియన్స్ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఈ క్రమంలో నిన్న త్రిష బర్త్ డే కావడంతో ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. త్రిషకు బర్త్ డే విషెస్ తెలుపుతూ విశ్వంభరలో ఆమె లుక్ రివీల్ చేశారు. ఇక తాజాగా విడుదలైన పోస్టర్ లో త్రిష లుక్ మాత్రం అద్భుతంగా ఉందనే చెప్పాలి. అందం మరింత అద్భుతంగా మారితే ఇలాగే ఉంటుందేమో అన్నట్లుగా కనిపిస్తుంది. రెడ్ లెహంగాలో మెడలో భారీ ఆభరణాలతో ఎంతో అందంగా కనిపిస్తుంది. ఈ సినిమాలో త్రిష మరోసారి అందం, అభినయంతో కట్టిపడేయనున్నట్లు తెలుస్తోంది. ఇక తాజాగా రిలీజ్ అయిన పోస్టర్ లో బ్యాగ్రౌండ్ లో సినిమా మార్క్, పంచభూతాల నక్షత్రం డిజైన్ తో చూసిన వెంటనే అబ్బురపరిచేలా కనిపిస్తుంది. ఈ సినిమాలో త్రిష పాత్రి చాలా ప్రత్యేకంగ ఉంటుందని తెలుస్తోంది. ఇక త్రిష లేటేస్ట్ పోస్టర్ పై నెటిజన్స్ రియాక్ట్ అవుతున్నారు. ఇదే కాకుండా తమిళం, మలయాళంలోనూ పలు చిత్రాల్లో నటిస్తుంది.





## ముగింపు దశకు డబుల్ ఇస్మార్ట్ షూటింగ్

టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌లో 'డబుల్ ఇస్మార్ట్'ఒకటి. ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని , డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కాంబోలో ఈ సినిమా వస్తుండగా.. ఈ ఇద్దరి కలయిలకలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా ఈ చిత్రం వస్తుంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజా షెడ్యూల్ ముంబైలో స్టార్ట్ అయినట్లు చిత్రయూనిట్ రాసుకోచ్చింది. పూరీ ముంబైలో డబుల్ ఇస్మార్ట్ క్లైమాక్స్ ఫైట్ సీన్ ప్లాన్ చేశాడని.. ఈ సీన్ కోసం ఏకంగా రూ.7 కోట్లు పెడుతున్నాడని టాక్. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించిన మణిశర్మ సీక్వెల్‌కు అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా జూన్ 14న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్నారు. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో రైట్స్‌ను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ దక్కించుకుంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**